ఇంటివద్దకే రాములోరి తలంబ్రాలు: ఆర్టీసీ ఆర్ఎం

ఖమ్మం, మార్చి 17 : భద్రాచలంలో ఏప్రిల్ 6న జరిగే శ్రీసీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకొని అక్కడకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కార్గో ద్వారా ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలకు ఇంటివద్దకే తలంబ్రాలను పంపించనున్నట్లు ఆర్‌టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ సోమవారం తెలిపారు. ఒక్కొక్క ప్యాకెట్ రూ.151కు ఆన్‌లైన్ ద్వారా అన్ని బస్టాండ్ సెంటర్లు, ఏజెంట్ కౌంటర్ల వద్ద బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఖమ్మం 91542 98583, మధిర 91542 98584, సత్తుపల్లి 91542 98585, భద్రాచలం 91542 98586, కొత్తగూడెం 91542 98587, మణుగూరు 91542 98588, ఇల్లెందు 91542 98587లలో సంప్రదించాలని సూచించారు.

నేడు స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన

ఖమ్మం, మార్చి 17 : స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో భాగంగా మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్ టీం ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించనుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు. జవాన్లకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో టీం పరిశీలించే ముఖ్య అంశాల గురించి అవగాహన కల్పించారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

రఘునాథపాలెం, మార్చి 17: ఖమ్మం టేకులపల్లి మహిళా ప్రాంగణంలో పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు తేదీని ఈ నెల 31 వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత సోమవారం తెలిపారు. ఆసక్తి గల మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టైలరింగ్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్, మహిళా కార్ డ్రైవింగ్, మహిళా ఆటోడ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్ వంటి వాటిపై శిక్షణకు 18-45 ఏళ్ల లోపు వయసు ఉన్న మహిళలు అర్హులన్నారు.

'ఏదులాపురం' కమిషనర్ బాధ్యతలు స్వీకరణ

ఖమ్మం రూరల్, మార్చి 17: ఏదులాపురం మున్సిపల్ కమిషనర్‌గా ఆళ్ల శ్రీనివాస రెడ్డి పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్‌చార్జి కమిషనర్‌గా ఉన్న షఫీఉల్లా నుంచి బాధ్యతలు స్వీకరించారు.

అమ్మ ఆదర్శ పనులు త్వరగా పూర్తి చేయాలి

కూసుమంచి, మార్చి 17: అమ్మ ఆదర్శ పాఠశాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని వాటిని త్వరగా పూర్తి చేయాలని నియోజకవర్గ స్పెషలాఫీసర్ రమేశ్ అన్నారు. కూసుమంచిలోని కేజీబీవీలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సోమవారం ఆయన పరిశీలించారు. వేసవి తీవ్రత ఉన్నందున విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పెషలాఫీసర్ అజిత కుమారి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

విన్‌ఫీల్డ్ విద్యార్థినికి బాల పురస్కారం

విద్యార్థినిని అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

ఖమ్మం అర్బన్, మార్చి 17 : ఖమ్మం విన్‌ఫీల్డ్ పాఠశాల విద్యార్థిని యల్లంకి రోనికకి భారత్ ఆర్ట్స్ అకాడమీ ఉగాది బాల పురస్కారం అందజేసింది. అత్యుత్తమ నృత్య ప్రదర్శనకు గాను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థినిని డైరెక్టర్లు మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, గద్దె పుల్లారావు అభినందించారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

వైరాటౌన్, మార్చి 17: మండలంలోని గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో పూర్వ విద్యార్థులు పరీక్షా సామగ్రిని అందజేశారు. హెచ్ఎం చావా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **ASWARAOPETA** Branch Rep. by its Branch Manager it is stated that Smt.**DUKKIPATI UMARANI** W/o. shyambabu, D/o.Naddi Sudarsan ,**Aged : 30**Years, Occ : House Wife, **R/o.** 3-35, Ganijerla Village, Chinthalapudi Mandal, Eluru District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **5** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC Building bearing H.No.7-91/2 (Assessment No.1269) with a plinth area of 658 Sq.feet and iron sheet roofed Bathroom and Toilet with a plinth area of 48 Sq.Feet in the house site of an extent of 255 Sq. yards situated at Gangaram Gramapanchayath, Bethupally Revenue Village, Sathupally Mandal,Khammam District, bounded by : **EAST:** House of Ravulapalli Veeraiah 45 Feet, **SOUTH:** House of Thummalapalli Srinu 51 Feet, **WEST :** Gramapanchayath Road 45 feet, **NORTH:** House of Ravulapalli Raghavalu 51 feet.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:17.03.2025

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

సత్తుపల్లి టౌన్, మార్చి17: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన సత్తుపల్లి ఎన్టీఆర్ నగర్‌లో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికురాలు తడికమళ్ల జయమ్మ కుటుంబసభ్యులు మనవరాలు అన్నప్రాసన వేడుకకు ఆలయానికి వెళ్లారు. ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలోని రెండు బీరువాలు, ఫ్రిడ్జ్, టీవీ, టైర్లు, మంచం తదితర వస్తువులు కాలిపోయాయి. ఇంట్లోంచి వస్తున్న మంటలు, పొగలను గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.2 లక్షల మేర ఆస్తినష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

కారేపల్లి మార్చి 17: మండలంలోని వెంకిట్యాతండా బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ సోమవారం భాస్కర్‌ను పరామర్శించారు. అదేవిధంగా చీమలపాడు గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో కాలు కోల్పోయిన గిద్దె వారిగూడెనికి చెందిన ఆంగోత్ కుమార్‌ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్వాపురం, కారేపల్లి క్రాస్ రోడ్, గాదెపాడు, ఎర్రబోడు గ్రామాల్లో పలువురిని పరామర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్ లాంటి 4వ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు & ఇండ్లు అమ్మబడును. శ్రీశైలం హైవేకి మహర్దశ... ఆలస్యం చేయకండి... నేడు తక్కువ ధరలో కొనండి - రేపు కోటీశ్వరులు కండి. మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్ రూ. 6,000/-కే గజం. సంప్ర: 8008091512.
NT-330660

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఖమ్మం రైల్వేగేటు వద్ద అండర్‌పాస్ నిర్మించండి

రైల్వే మంత్రికి ఎంపీ రవిచంద్ర వినతి

ఉపరాష్ట్రపతి ధన్‌ఖర్‌ను పరామర్శిస్తున్న ఎంపీ రవిచంద్ర

ఖమ్మం, మార్చి 17 : ఖమ్మం నగరంలోని రైల్వే మధ్య గేటు వద్ద అండర్‌పాస్ నిర్మించాలని కోరుతూ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతిపత్రం అందించారు. సోమవారం పార్లమెంటులో ఆయన్ని కలిసి మధ్య గేటు ప్రాధాన్యత, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, రెండు పట్టణప్రాంతాల కలయిక తదితర అంశాలపై సోదాహరణంగా వివరించారు. ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి మధ్య గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని రైల్వే ఉన్నతాధికారులకు సూచించారు. అంతకుముందు రైల్వేశాఖపై రాజ్యసభలో జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మధ్య గేటు సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. కమాన్‌బజార్, గాంధీచౌక్ ప్రాంతాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలకు ప్రధాన మార్గమైన ఈ గేటు గడిచిన నాలుగునెలలుగా మూసి ఉంచడం వల్ల వ్యాపార లావాదేవీలు స్తంభించిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు వేగం పెంచి తక్షణమే మధ్య గేటును వినియోగంలోకి తేవాలని కోరారు.

ఉపరాష్ట్రపతికి ఎంపీ పరామర్శ

ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తర్వాత పార్లమెంట్‌కు హాజరైన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌ను బీఆర్ఎస్ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సహచర ఎంపీలతో కలిసి సోమవారం పరామర్శించారు. పార్లమెంట్ ఆవరణలోని రాజ్యసభ చైర్మన్ చాంబర్లో ఈ మేరకు ఆయన్ని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఉపరాష్ట్రపతిని పరామర్శించిన వారిలో ఎంపీ కె.లక్ష్మణ్ ఉన్నారు.

మమతలో కట్టుడు పళ్ల సెట్టు శిబిరం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు

రఘునాథపాలెం, మార్చి 17 : ఖమ్మం నగరంలోని మమత డెంటల్ వైద్యశాలలో సోమవారం ప్రజా ఆరోగ్య దంత వైద్య విభాగం, ప్రాస్థోడాంటిక్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కట్టుడు పళ్ల సెట్టు శిబిరం నిర్వహించారు. మమత దంత వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం కట్టుడు పళ్ల సెట్టును ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. రెండ్రోజుల పాటు నిర్వహించే కట్టుడు పళ్ల సెట్టు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో పళ్ల సెట్టును అమర్చే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. దంత వైద్యశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత, పలు విభాగాల హెచ్‌వోడీలు డాక్టర్ కేవీఎన్ఆర్ ప్రతాప్, డాక్టర్ సీ రవికుమార్, డాక్టర్ డీ మాధవి పద్మ పాల్గొన్నారు.

'భుజం మీద భూమి' పుస్తకావిష్కరణ

ఖమ్మం అర్బన్, మార్చి 17: ప్రముఖ కవి, వాగ్గేయకారుడు కన్నెగంటి వెంకటయ్య కవితా సంపుటి 'భుజం మీద భూమి' పుస్తకాన్ని డీఈవో సోమశేఖర శర్మ ఆవిష్కరించారు. ఖమ్మంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాలలో సోమవారం ఆ పుస్తకావిష్కరణ జరిగింది. జాషువా సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షుడు మువ్వా శ్రీనివాసరావు, లక్ష్మీనరసయ్య, ఐనాల సైదులు, రవికుమార్, టీజీవో కార్యదర్శి వేల్పాద్రి, వీరస్వామి, చలపతిరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యూనివర్సిటీ పేరు మార్చితే ఊరుకోం..

బీఆర్ఎస్ నేత ఆర్జేసీ కృష్ణ

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం, మార్చి 17 : హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయానికి పేరు మార్చాలని రేవంత్‌రెడ్డి సర్కార్ చేస్తున్న ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్జేసీ కృష్ణ హెచ్చరించారు. సోమవారం ఖమ్మం నగరంలోని ఆర్జేసీ కళాశాలలో కార్పొరేటర్లు, ఇతర ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశుల మనోభావాలు దెబ్బతినేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తించిందని, తప్పును తెలుసుకొని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, రవినాయక్, శ్రీకాంత్, పాపారావు, ముక్కాల రాజేష్, బోజడ్ల రామమోహన్, యార్రా అప్పారావు, పసుమర్తి రామమోహన్ పాల్గొన్నారు.

మధ్య గేటు వద్ద ఆర్‌వోబీ నిర్మించాలి

ఖమ్మం నగరంలోని మధ్యగేటు గత 2 నెలలుగా మూసివేశారని, మరో 6 నెలలు కూడా మూసివేయాలని రైల్వే బోర్డు నిర్ణయించిందని దీనివల్ల 1 టౌన్, 2 టౌన్(కమాన్ బజార్), 3 టౌన్(గాంధీచౌక్) మధ్య సంబంధాలు తెగిపోయాయని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్జేసీ కృష్ణ అన్నారు. సోమవారం ఖమ్మం గాంధీచౌక్‌లోని బడ్జట్ హోటల్‌లో ఆర్జేసీ కృష్ణ ఆధ్వర్యంలో 3 టౌన్ పరిరక్షణ కమిటీ, చాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ రాజకీయ పార్టీల బాధ్యులతో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ గేట్ మూసి వేయడం వల్ల 3 టౌన్ ప్రాంతంలో బంగారు, ఇతర షాపులు ఆర్థికంగా దెబ్బతిన్నాయని అన్నారు. మధ్యగేటు ప్రాంతాన్ని ఆర్‌వోబీ లేదా ఆర్‌యూబీ చేయాలని ఒత్తిడి చేయాలని తీర్మానం చేశారు. మంగళవారం పాదయాత్రగా వెళ్లి ఖమ్మం రైల్వేస్టేషన్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్‌ప్రతాప్, ఉపేందర్, శశిధర్, శ్రీకాంత్, చిన్ని కృష్ణారావు, వెంకన్న పాల్గొన్నారు.

కంటికి సోకే 'గ్లకోమా' వ్యాధికి నివారణ లేదు

అవగాహన కల్పిస్తున్న కంటి వైద్యనిపుణులు జూపల్లి సీతారామారావు

సత్తుపల్లి టౌన్, మార్చి 17: కంటికి సోకే 'గ్లకోమా' వ్యాధికి నివారణ లేదని, చికిత్స ఒక్కటే మార్గమని సత్తుపల్లి ప్రముఖ కంటి వైద్యనిపుణులు జూపల్లి సీతారామారావు అన్నారు. స్థానిక జూపల్లి సీతారామ కంటి వైద్యశాల, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా గ్లకోమా వ్యాధిపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డాక్టర్ జూపల్లి సీతారామరావు, డాక్టర్ వెంగళరావు మాట్లాడుతూ ఈ వ్యాధి 40 ఏళ్లు దాటిన వారిలో ఈ వ్యాధి కనిపిస్తుందని అన్నారు. లయన్స్‌క్లబ్ బాధ్యులు దొడ్డ కృష్ణయ్య, కొత్తూరు రాజా, రత్నరాజు, సాంబశివగుప్త, విజయసారథిరెడ్డి, పసుమర్తి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల గొంతును శాసనమండలిలో వినిపిస్తా

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి

ఎర్రుపాలెం, మార్చి17: ఉపాధ్యాయుల గొంతును శాసనమండలిలో వినిపిస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఆర్‌టీయూ మండల శాఖ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ హెల్త్‌కార్డులు, పీఆర్‌సీ, డీఏలు కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ జమలాపురం పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.వెంకటేశ్వర్లు, రంగారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్‌రెడ్డి, బాబురావు, ఎంఈవో మురళీమోహన్, నాయకులు మధు, పుట్లూరు వెంకటేశ్వరరెడ్డి, డీ.వెంకేటశ్వరరావు, కొమ్ము శ్రీనివాసరావు, బ్రహ్మారెడ్డి, గురునాథరెడ్డి, సంగిరెడ్డి నాగరాజు, దత్తాత్రేయ, పుల్లయ్య, యామాని, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

మధిర, మార్చి17: ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మధిరలోని టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ మధిర మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీపాలరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నా గెలుపు ఉపాధ్యాయ ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు మోత్కూరు మధు, ఎంఈవో వై.ప్రభాకర్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి, ఎస్.కే.మదార్, టీ.కృష్ణారెడ్డి, పోలె సుధాకర్ సీహెచ్‌వీ.రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన టీచర్స్ ఎమ్మెల్సీ

పెనుబల్లి, మార్చి17: మండలంలోని టేకులపల్లి మోడల్ స్కూల్‌ను టీచర్స్ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాలశరెడ్డి శనివారం సందర్శించారు. మోడల్ స్కూల్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎమ్మెల్సీకి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్స్, ప్యాడ్స్, పెన్నులు అందజేసి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

'పాలెం' హైస్కూల్లో వార్షిక వేడుకలు

రఘునాథపాలెం, మార్చి 17: మండల కేంద్రం రఘునాథపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఎంఈవో బి.రాములు మాట్లాడుతూ 10వ తరగతిలో వంద శాతం ఫలితాలను సాధించాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రఘునాథపాలెం ఎస్సై ప్రవీణ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ తాతా రఘురాం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీలత, హెచ్ఎం మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ పరిశీలన

ఖమ్మం, మార్చి 17: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల దానవాయిగూడెం డంపింగ్‌యార్డును ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ చెత్తతో పేరుకుపోయి గుట్టలు గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని ఇప్పుడు వివిధ రకాల మొక్కలు నాటి ఫారెస్ట్ ప్లాంటేషన్(ప్రూట్ ప్లాంట్)గా రూపొందించామన్నారు. మొక్కలను జాగ్రత్తగా సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్ ఉన్నారు.

పారిశుధ్య సిబ్బందికి రంజాన్ తోఫా

ఖమ్మం మార్చి 18: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరం 23వ డివిజన్ కార్పొరేటర్, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ షేక్ మక్బూల్ పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. ముస్తఫానగర్ మసీదులో సోమవారం తన సొంత ఖర్చులతో సమకూర్చిన డ్రెస్‌లు, స్టీల్ వాటర్‌బాటిళ్లను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. కార్యక్రమంలో షేక్ ఇలియాస్, ఎస్‌కే సలీం, జామాల్, అజూ, జాకిర్, మునవ్వూ, కరిమూల, డివిజన్ పెద్దలు మహమ్మద్ జాన్ పాల్గొన్నారు.

రాయపూడి ఉషకు సన్మానం

వైరాటౌన్, మార్చి 17: ఇటీవల మైసూర్ దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత పారాయణం పోటీల్లో వైరాకు చెందిన ప్రముఖ వ్యాపారి రాయపూడి నారాయణరావు సతీమణి ఉష బంగారు పతకం సాధించింది. ఆర్యవైశ్య మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మిట్టపల్లి కిరణ్‌కుమార్, దారా వెంకటకృష్ణ, కొల్లా రాంబాబు, జల్లా అవినాష్, సముద్రాల మురళికృష్ణ, చల్లా వెంకటరమణ ఆమెను శాలువాలతో సన్మానించారు.

ఏజెన్సీ భూములకు సాగునీరు ఇవ్వాలి

కారేపల్లి, మార్చి 17: సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏజెన్సీ భూములకు సాగునీరు ఇవ్వకుండా మంత్రుల సాగు భూములకు తరలిస్తున్నారని తెలంగాణ ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు ఆరోపించారు. కారేపల్లిలోని కుమ్రం భీమ్ సెంటర్లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాలకు చుక్క నీళ్లను ఇవ్వకుండా అన్యాయానికి గురిచేస్తున్నారని, ఆ ప్రాంత హక్కులను కాపాడాల్సిన ఎమ్మెల్యేలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

'చెరుకుపల్లి'కి జడ్పీ మాజీ చైర్మన్ లింగాల పరామర్శ

ముదిగొండ, మార్చి 17: బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి భిక్షం కుమార్తె శిరీష లివర్ వ్యాధితో ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సోమవారం యడవల్లి గ్రామంలోని భిక్షం ఇంటికెళ్లి శిరీష చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం

మామిళ్లగూడెం, మార్చి 17 : ప్రజావాణిలో ప్రజలు అందజేసిన అర్జీలను క్షుణంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు (ఎసీ) డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో వారు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్యం ప్రదర్శించరాదని, గ్రీవెన్స్‌లో అందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరంచాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌వో పద్మశ్రీ, డీఆర్‌డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అప్పగింత

మామిళ్లగూడెం, మార్చి 17: పోగొట్టుకున్న 48 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు ఏడీసీపీ (అడ్మిన్) నరేష్‌కుమార్ తెలిపారు. ఖమ్మంలోని పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం బాధితులకు ఫోన్లను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఈఐఆర్ పోర్టల్ విధానంతో సుమారు రూ.7 లక్షల విలువైన 48 ఫోన్లను ట్రేస్ చేసి యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 680 ఫిర్యాదులు అందాయని, వాటిలో 582 ఫోన్లను గుర్తించామని, 290 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించామని వివరించారు. ఐటీ సెల్ నోడల్ అధికారి ఏసీపీ వెంకటేశ్, ఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ హేమనాథ్, కానిస్టేబుళ్లు నరేష్, శ్రీనును పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

ముగ్గురు మంత్రులున్నా ప్రయోజనం లేదు

మధిర, మార్చి 16: జిల్లాకు ముగ్గురు మంత్రులున్నా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి చావా మురళీకృష్ణ అన్నారు. మడుపల్లి సీపీఐ కార్యాలయంలో సోమవారం జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంకా చాలామంది రైతులకు రైతుభరోసా అందలేదని, రుణమాఫీ కాలేదని విమర్శించారు.

పాలేరు సంత వేలం రూ.45.16 లక్షలు

కూసుమంచి, మార్చి17: మండలంలోని పాలేరులో ప్రతీ శుక్రవారం జరిగే వారాంతపు పశువుల సంత వేలం ఎంపీఈవో రామంచద్‌రావు అధ్యక్షతన సోమవారం పాలేరులో జరిగింది. సంతను రూ.45.16 లక్షలకు బజ్జూరి ఉపేందర్‌రెడ్డి కైవసం చేసుకున్నారు.

'మిస్ట్'లో ప్రాంగణ నియామకాలు

సత్తుపల్లి టౌన్, మార్చి 17: స్థానిక మదర్‌థెరిసా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో 'స్కిల్